


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం ఆసిఫాబాద్

ఆదివారం 04 జనవరి 2026 పేజీలు 08


# భక్తుల సౌకర్యార్థం

## ఆలయ అభివృద్ధికి చర్యలు

**పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ**



**జైపూర్,సూర్య మేజర్ న్యూస్ :**

భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం వేలాలలో గల గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి. అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్లు, ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, ఈ క్రమంలో రహదారి ఏర్పాటుకు అవసరమైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. లాడ్స్ క్రింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి చర్యలు చేపడతామని, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు.



అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప తహసిల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రత్యేక సమగ్ర సవరణను

# పకడ్బందీగా చేపట్టాలి




**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

▶ ఓటరు జాబితాలో కేటగిరీలుగా మ్యాపింగ్, డెస్క్ పూర్తి చేయాలి ▶ బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లు, సహాయ ఎన్నికల అధికారులకు రోజువారీగా లక్ష్యాన్ని నిర్దేశించాలి ▶ రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు -కలెక్టర్లు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోల అధికారి మాట్లాడుతూ సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఓటరు జాబితాలో కేటగిరీలుగా మ్యాపింగ్, డెస్క్ పూర్తి చేసి బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లు, సహాయ ఎన్నికల అధికారులకు రోజువారీగా లక్ష్యాన్ని నిర్దేశించాలని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లు, రాజకీయ పార్టీల సహకారం తీసుకొని సమగ్ర ఓటరు జాబితా సవరణ చేపట్టాలని తెలిపారు.

మిగితా..2లో

బాలిక విద్యతో

# సమాజాభివృద్ధి

**పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ**





**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

బాలికా విద్యతో కుటుంబ, సమాజం అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ రామచందర్, డి. సి. సి. అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ బాలిక విద్య ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని తెలుపుతూ మహిళలు చదువుకునేందుకు విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి రోజున విగ్రహావిష్కరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇల్లు బావుంటేనే సమాజం బాగుంటుందని తెలిపారు. సావిత్రిబాయి పూలే తన భర్త తో కలిసి బాల్య వివాహాలు, సతీసహగమనం లాంటి దురాచారాలను అరికట్టేందుకు అహర్నిశలు కృషి చేశారని, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మాలీ ల సమస్యలను కేంద్ర దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, మాలీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఎం.పి. లాడ్స్ నిధులనుండి సహకరిస్తానని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో 5 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని, మంచిర్యాల జిల్లాలో వందే భారత్ ట్రైన్ నిలుపుదల చేయడంతో ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందని, తద్వారా రైల్వే శాఖకు ఆదాయం పెరిగిందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్య ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యపడుతుందని తెలిపారు. మహిళా విద్యతో కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భూమి ఉన్న వారికి భూమి, డబ్బు ఉన్న వారికి డబ్బు ఉంటుందని, కానీ చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ఆదర్శంగా ఉండవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**అసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సబ్ జైల్, పోలీస్ స్టేషన్, కొమురం భీమ్ చౌక్, బస్టాండ్ మీదుగా చేపట్టిన మోటార్ సైకిల్ ర్యాలీని జిల్లా ఎస్.పి. నితిక పంత్, ఆసిఫాబాద్ ఎ.ఎస్.పి. చిత్తరంజన్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, రోడ్డు భద్రతపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్, రవాణా, రెవెన్యూ శాఖ, ఇతర శాఖల సమన్వయంతో రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల అనేక విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, రక్షణ ప్రధాన ధ్యేయంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజమల్లు, ఆసిఫాబాద్ సిఐ బాలాజీ వరప్రసాద్, వాంకిడి సిఐ సత్యనారాయణ, కాగజనగర్ టౌన్ సిఐ ప్రేమ్ కుమార్, ఆర్.ఐ. లు అంజన్న, విద్యాసాగర్, ఎస్.ఐ. లు, ఆర్.ఎస్.ఐ. లు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 04 జనవరి 2026

# ప్రత్యేక సమగ్ర సవరణను పకడ్బందీగా చేపట్టాలి

**- ఓటరు జాబితాలో కేటగిరీలుగా మ్యాపింగ్, డెస్క్ పూర్తి చేయాలి- బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లు, సహాయ ఎన్నికల అధికారులకు రోజువారీగా లక్ష్యాన్ని నిర్దేశించాలి- రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**

**మొదటి పేజీ తరువాయి...**




జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి – కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్నామని తెలిపారు. ఓటరు జాపుతాను పోలింగ్ కేంద్రాల వారిగా ఎ బి సి డి కేటగిరీలుగా విభజించి బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లతో ప్రతి ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో ఒకే రకమైన నమోదులను గుర్తించి, మరణించిన, గ్రామము వదిలి వెళ్ళిపోయిన వారిని గుర్తించి ఫారం 8 ద్వారా నోటీసులు జారీ చేసి వివరాలు జాబితా నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం, రాజకీయ పార్టీల సహకారంతో కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులను అందిస్తామని, నిర్ణీత గడువులోగా కార్యక్రమాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**నెన్నెల జనవరి 3 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో శనివారం పశువైద్యాధికారి డాక్టర్ సంపత్ పశువులకు ఉచిత నట్టల మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో పశువులు నట్టల వల్ల అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని అందుకు ముందస్తుగానే నట్టల మందులు వాడడం వల్ల పశువులు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు ప్రతి ఒక్క రైతు తన పశువులకు నటన మందులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎండి ఇబ్రహీం, ఉప సర్పంచ్ కీసరి సంతోష్, శంకర్, బింగి ఓదెలు,సురేష్, క్రిష్ణస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## దాతల సహాయం కోసం ఎదురు చూపులు

**పెంచికల్‌పేట్ ,జనవరి 3,సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండలం ఎల్లూరు గ్రామానికి చెందిన గోమాసి అనంతరావు తీవ్ర అనారోగ్యంతో ప్రస్తుతం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఆయన ఆరోగ్య స్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. కుటుంబం ఆర్థికంగా బలహీన స్థితిలో ఉండటంతో చికిత్స ఖర్చులు భరించలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో సహృదయ దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి ఆర్థిక చేయూత అందించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. చిన్న సాయం అయినా అనంతరావు ప్రాణాలను కాపాడేందుకు ఎంతో ఉపయోగపడుతుందనే ఆశాభావం వారు వ్యక్తం చేస్తున్నారు. సహాయం అందించాలనుకునే దాతలు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా క్రింది నెంబర్లకు పంపించవచ్చు: కొండాపర్తి ప్రశాంత్ 95055 55251, డోకె శేఖర్ 97043 64179. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కోరారు.



**మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా**

## అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,జనవరి 3,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని, మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు

**- మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు గొప్పవి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ప్రతినిధి జనవరి 3, సూర్య మేజర్ న్యూస్.**

ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ ఉన్నతి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని అన్నారు. తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. బాలికలు పాఠశాలను మానివేయకుండా ఉండేలా ఉపాధ్యాయులు పర్యకేక్షణ ఉంచాలని అన్నారు. బాల్యవివాహాలని నిర్మూలించేలా ఉపాధ్యాయులు సహకరించాలని తెలిపారు. బాలికలను చదువులో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. బాలికల అక్షరాస్యతలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమ గోడ ప్రతులను కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. టిజిఆర్ఎస్ జెసి సోఫీనగర్ విద్యార్థిని శ్రీజ తాను గీసిన కలెక్టర్ చిత్రపటాన్ని అందించారు. విద్యార్థి ప్రతిభను కలెక్టర్ మెచ్చుకున్నారు. ఇటీవలి కేజీబీవీ నిర్మల్ విద్యార్థిని నక్షత్ర అంతర్జాతీయ ఆస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక అవడంతో, విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, బిసి సంఘ నాయకులు డాక్టర్ ఉప్పు కృష్ణం రాజు, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.









## సావిత్రిబాయి పూలే ఆదర్శప్రాయులు

### - ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:**

చదువుతోనే సమాజంలో జరిగే ప్రతీ విషయాన్ని గ్రహించగలుగుతారనే ఉద్దేశంతో మొట్టమొదటి మహిళా పాఠశాలను నెలకొల్పిన సావిత్రిబాయి పూలే



మహిళాలోకానికి ఆదర్శప్రా యులని ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మార్మాట్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రాజెక్ట్ అధికారి యువరాజు మర్మాట్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తలని కొనియాడారు. మహిళలకు విద్య ఆవ శ్యకతను గుర్తించి పాఠశాలను స్థాపించి తొలి ఉపాధ్యాయురాలుగా కీర్తి గడించిన సావిత్రి బాయి పూలే స్ఫూర్తిగా మహిళలు ముందుకు సాగా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి దామోదర స్వామి, మేనేజర్ శ్యామల, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి జయంతి

**పెంబి, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలం వేణునగర్ గ్రామంలోని పాఠశాలలో దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలె 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో గ్రామ సర్పంచ్ భీమ్ రావు హాజరై సావిత్రి



బాయి పూలె చిత్రపటానికి నివాళులు అర్పించారు. సావిత్రి బాయి పూలె జీవితం ఆదర్శనీయం అని,విద్య తోనే భవిష్యత్తు మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాంకిడిలో బీజేపీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**వాంకిడి, జనవరి 3,సూర్య మేజర్ న్యూస్**

స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ వాంకిడి మండల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు టాస్ వేసి క్రికెట్ మ్యాచ్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా 'కేలో ఇండియా'లో భాగంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీలు యువతలో స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సర్పంచులు చునార్కర్ సతీష్, పందరం సురేష్, భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్, ఉప సర్పంచ్ దీపక్, బీజేవైఎం వాంకిడి మండల అధ్యక్షుడు మండోకర్ వికాస్, బీజేపీ నాయకులు దుర్గం ప్రశాంత్, వార్డు సభ్యులు బండి శంకర్, వికాస్ షాహిద్, బీజేపీ నాయకులు దుర్గం వానేష్, దుర్గం అక్షయ్, గణేష్, కుందన్, నాగేష్, స్థాయి తదితరులు పాల్గొన్నారు.



## నాటు వైద్యాన్ని నమ్మకుండా,వైద్యులను సంప్రదించాలి





**- ప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూలనపై జిల్లా పోలీసులకు సహకరించాలి**
**- బజార్హత్నూర్ మండలం డెడ్రా గ్రామం, కోలాం గూడా లలో దుప్పట్ల పంపిణీ - మారుమూల ఆదివాసి గ్రామాల ప్రజలకు 500 దుప్పట్లను ఉచితంగా పంపిణీ. - జనరల్ మెడిసిన్, జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, డెంటల్ లలో ఉచిత వైద్య సేవలు**
**- ఆదివాసి సంప్రదాయాన్ని కొనసాగిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి**
**- పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు అందజేత**
**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని, వైద్య సదుపాయాలు మరింత చేరువ చేసే ఉద్దేశంతో మరియు చలి కాలం దృష్ట్యా శనివారం బజార్హత్నూర్ మండలం డెడ్రా గ్రామం నందు ఆదివాసీలకు ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరం నందు మాన్కాపూర్, గోసాయి,గిరిజై, ఇంద్రానగర్, బద్దు నాయక్ తండ, భూతాయి కె గ్రామాల 200 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం, ఆదిలాబాద్ నుండి ప్రముఖ ప్రైవేటు వైద్యుల సహాయంతో నిష్ణాతులైన డాక్టర్లచే నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరం నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యత కేటాయించాలని, నాటు వైద్యాన్ని నమ్మకుండా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని సూచించారు. అభివృద్ధిని కోరుకునేవారు సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలని అలాంటి వారి సమాచారం వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలని తెలిపారు. గంజాయి నిర్మూలనకై జిల్లా పోలీసులు చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని, గంజాయి పండించడం, రవాణా చేయడం, సేవించడం, చట్టరీత్య నేరమని, గంజాయి అలవాటు పడిన వారికి డి అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్సను అందజేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించడం వల్ల ప్రభుత్వ పథకాలు రాకుండా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఆదివాసి యువత కోసం ప్రత్యేకంగా త్వరలోనే జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొని వరంగల్ హైదరాబాద్ లాంటి నగరాలలో ఉద్యోగాలకై వెళ్లవలసి ఉంటుందని, గ్రామాలను వదిలి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలను సాధించి గ్రామాల పేరును, కీర్తి ప్రతిష్టలను పెంచేలా కష్టపడి చదవాలని సూచించారు. డెడ్రా గ్రామంలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. అదేవిధంగా డెడ్రా మరియు కోలాంగూడ గ్రామాలలో ప్రజలకు 500 దుప్పట్లను పంపిణీ చేసి ఆదివాసీలకు చలికాలంలో తోడ్పాటు ను అందించారు. రెండు గ్రామాలలో ఏర్పాటుచేసిన ఉచిత దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొనడం జరిగింది. మొదటగా ఆదివాసి సాంప్రదాయ డప్పు వాయిద్యాల నడుమ జిల్లా ఎస్పీ, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి లకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా ఆదివాసీలు తమ సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించాలని, ప్రజలు ఎలాంటి వైద్య సేవలకైనా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలి అన్నారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించి తమ కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. యువత మంచి విద్య తో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించి గ్రామాల,ప్రజల అధివృద్ధికి సహాయ పడాలని తెలిపారు. ఆదివాసిలు అన్ని రకాలుగా అభివృద్ధి చెంది, ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి గురు స్వామి, ఎస్సైలు సంజయ్ కుమార్, శ్రీ సాయి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదిలాబాద్ అధ్యక్షుడు డాక్టర్ వెంకటరెడ్డి, మరియు డాక్టర్లు అభిజిత్, శిల్పా సందీప్, హేమలత, స్వాతి, సందీప్ రెడ్డి, సాయి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు వైద్య బృంద సభ్యుడు శాంత రాజ్, డెడ్రా గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, లింగు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల అసెంబ్లీ ముట్టడి ముందస్తు అరెస్టులు

**బెల్లంపల్లి, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం రాత్రి నుండి ఆటో డ్రైవర్లను హైదరాబాదు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి రాకుండా అడ్డుకోవడం జరిగింది. బెల్లంపల్లిలో ఆటో డ్రైవర్లను ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ మీరు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వలన ఈ ఉద్యమాలు, మీరు తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం మహిళా సోదరీమణులకు ఆర్టీసీ బస్సులలో ఫ్రీ టికెట్ వల్లనే కదా ఆటో డ్రైవర్లు ఉపాధి లేక, ఫైనాన్స్ లు, కరెంటు బిల్లులు కట్టలేక, కుటుంబాన్ని పోషించుకో లేని పరిస్థితిలో కనీసం రోజుకు 300 రూపాయల కూడా సంపాదించలేని దుర్భర జీవితాన్ని గడుపుతున్నామని, మనస్థాపానికి గురై ఇప్పటికి 160 మంది అటు కార్మికులు ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగింది. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తూ వారి ఇంట్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు సంవత్సరానికి రూ,, 12,000, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు రూ ,,8000 కు ఉన్న ఆటో ఇన్సూరెన్స్ ప్రభుత్వమే కట్టివ్వాలి, ఇల్లు లేని ఆటో డ్రైవర్లను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలి, ప్రధానమైన బస్టాండ్ లో వద్ద ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలి, లేదంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 60వేల పైచిలుకు ఆటో డ్రైవర్లకు ఉన్నటువంటి ఆటోలు ప్రభుత్వమే ఆర్టీసీ అద్దె బస్సులో తీసుకోవాలని, నడిపించే పద్ధతిలో ఆటోలు కూడా అద్దెకు తీసుకొని నడిపించి నెలకు 25 వేల రూపాయలు కట్టివ్వాలని ప్రత్యేకంగా డిమాండ్ చేస్తున్నాం. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి లేదంటే మా ఆటోలు కూడా ఆర్టీసీ తరహాలో ప్రభుత్వం విలీనం చేసుకోవాలి అరెస్టులతో ఆటో ఉద్యమాన్ని ఎవరు ఆపలేరు అక్రమ అరెస్టులు చేయిస్తే ఉద్యమం ఇంకా పెద్ద ఎత్తున సాగుతుంది అని మంచిర్యాల ఆటో యూనియన్ల జిల్లా జేఏసీ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ తెలియజేశారు. అరెస్టు అయిన వారిలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ తో సహా బెల్లంపల్లి ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్, చింతల సాయి, వినయ్ కొట్నాల, రవి కొప్పుల, సత్తయ్య పుప్పాల, హనుమంతు లింగంపల్లి, మహేందర్ ఉన్నారు.

### విద్యా హక్కుల కోసం పోరాడిన వ్యక్తి


## సావిత్రి బాయి

**- రాయిగూడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆత్రం భాస్కర్**

**- పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు**

**సిరికొండ, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్**

మహిళల విద్యా హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వ్యక్తి సావిత్రి బాయి పూలే అని రాయిగూడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆత్రం భాస్కర్ అన్నారు. సిరికొండ మండలంలోని రాయిగూడ ఆశ్రమ పాఠశాలలో శనివారం సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే ఆమె జీవితం ద్వారా ప్రతిభ, ధైర్యం, సమాజ సేవను చూపించి, ప్రత్యేకంగా మహిళల విద్య, హక్కుల కోసం పోరాటం చేశారని, విద్యార్థులు ఆమె స్ఫూర్తిదాయక జీవితకథను తెలుసుకుని, చదువులో మాత్రమే కాదు, జీవితంలో కూడా నైతికత, కృషి, ధైర్యం గల వ్యక్తులుగా ఎదగాలని నేను ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముకుందరావ్, రామ్ కుమార్, విజయ్ ప్రకాష్, తుక్డోజి, రతన్ సింగ్, గంజానంద్ నాయక్, కేశవ్, గోవింద్, శ్రీరామ్, సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.



## అధికారప్రజాప్రతినిధుల అనుసంధానం అవసరం - డీఎల్‌పీవో ఫణిధర్

**సిరికొండ, జనవరి 3 సూర్య మేజర్ న్యూస్**

గ్రామాభివృద్ధి వేగవంతం కావాలంటే అధికారులుప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం తప్పనిసరని మండల ప్రత్యేక అధికారి డీఎల్‌పీవో ఫణిధర్



అన్నారు. శుక్రవారం సిరికొండ రైతు వేదికలో సర్పంచులు, ఉపసర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాలను కాగితాల్లో కాకుండా భూమిపై అమలు చేసేందుకు గ్రామస్థాయి నాయకులు పట్టుదలతో పనిచేయాలని సూచించారు. గ్రామ సమస్యలను ముందుగానే గుర్తించి సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కార మార్గాలు కనుగొంటే అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తుకారాం, ఎంపీడీఓ మహమ్మద్ రయీస్ ఉల్లా, ఎంవీవో సంతోష్, వ్యవసాయ అధికారి శ్రద్ధారాణి, ఐకేపీ ఏపీఓ కిరణ్, మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల లను నెరవేర్చాలి - తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డిమాండ్

**ఇచ్చోడ సూర్య మేజర్ న్యూస్**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుల్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గుంజల భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాల స్థలం ఇవ్వాలని, 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ,ప్రతి తెలంగాణ కుటుంబానికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని ,ప్రతి తెలంగాణ ఉద్యమకారులకు ఐదు నుండి 10 లక్షలు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని, ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు బొడ్డు శ్రీనివాస్, తోకటి లక్ష్మణ్ ,రాంరెడ్డి ,రాజేశ్వర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన రిమ్మ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు

**సిరికొండ, జనవరి 3 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మాజీ ఎంపీపీ పెందోర్ అమృత్ రావు తల్లి ఇటీవల స్వర్గస్థానమయ్యారు. ఈ విషాద వార్త తెలియగానే రిమ్మ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు అరవింద్, శంకర్, బాబు సింగ్, రవీందర్,శంకర్ సార్,వికాస్, భేకిసింగ్, వినత్ రావు, రమేష్, సోమాజి, అలాగే సిరికొండ మండల అధ్యక్షులు పెందోర్ మహేందర్ వెంటనే వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గ్రామంలోని పలువురు వ్యక్తులు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుకూల మద్దతు తెలిపారు.



## మహిళలకు ఆదర్శం - తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో, సూర్య మేజర్ న్యూస్ :** భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా







అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహిస్తూ సమాజ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. మహిళ సాధికారత, బాల్య వివాహాలు, సతీసహగమనం దురాచారాల నిర్మూలనకు కృషి చేశారని, సమాజ అభివృద్ధికి బాలిక విద్య ఆవశ్యకతను తెలియజేశారని తెలిపారు. బాల బాలికలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయంవైనదని, విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. బాలిక విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి విద్యను అభ్యసించేలా చైతన్య పరచాలని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూను అమలు చేస్తూ పౌష్టిక ఆహారం అందిస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ఆయా రంగాలలో ప్రోత్సహించి ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన 10 మంది మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి జయంతి వేడుకలు

**ఇచ్చోడ,జనవరి 3 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ఇచ్చోడలో, ముక్ర కే గ్రామాలలో శనివారము రోజున సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అన్నల లక్ష్మణ్ మాట్లాడుతూ అభ్యుదయవాది స్త్రీ సంఘసంస్కర్త సత్యశోధక మండలి సహ వ్యవస్థాపకురాలు అని కొనియాడారు ఇచ్చోడ గ్రామ ఉపసర్పంచ్ లోక శిరీష్ రెడ్డి ,మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి మాట్లాడుతూ స్త్రీ విద్యా హక్కులకు కృషి చేసిన వీర వనిత సామాజిక రుగ్మతలపై పోరాడి అణగారిన వర్గాలకు అండగా సావిత్రిబాయి నిలబడిందని తెలియజేశారు బీసీ జేఏసీ మండల అధ్యక్షులు నరాల రమణయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి మొదటి భారతీయ ఉపాధ్యాయురాలు అని తెలియజేశారు. అడ్వకేట్ దమ్మాపాల్ గ్రామ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేష్ మాట్లాడుతూ గొప్ప సంఘసంస్కర్త స్ఫూర్తి ప్రదాత రచయిత్రి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మండల ప్రధాన కార్యదర్శి పిల్లి నరేష్ ,సామాన్ పెల్లి సుదర్శన్ శ్రీనివాస్ యాదవ్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్ కొల్లూరి చంద్రశేఖర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల్ పాడ్‌లో అంగన్‌వాడీ నిర్మాణానికి భూమిపూజ

**సిరికొండ, జనవరి 3 సూర్య మేజర్ న్యూస్,**

లచ్చింపూర్ బి గ్రామపంచాయతీ పరిధిలోని తుమ్మల్ పాడ్ గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్ నిర్మాణానికి శనివారం సర్పంచ్ కుమారం దీపక్ కోబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చిన్నపిల్లల పోషణ, చదువు, ఆరోగ్య పరిరక్షణకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని, సుమారు రూ.12 లక్షల వ్యయంతో భవనం నిర్మించనున్నామని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, ఉపసర్పంచ్ గంపల భూమన్న, గ్రామ నాయక్ జాదవ్ గోవర్ధన్, మెస్రం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ముదిరాజ్ ప్రజాప్రతినిధుల సన్మాన సభ

**సిరికొండ, జనవరి 3 సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన సభ ఆదివారం నిర్మల్ లోని శివాజీ చౌక్‌లోని ఆర్‌కె కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్టు ముదిరాజ్ కోర్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాష్ ముదిరాజ్,అఖిల భారత కొలి సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు భోజ్జా నారాయణ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్, మహాసభ యువత ఆదిలాబాద్ జిల్లాఅధ్యక్షుడులక్ష్మణ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## పూలే జయంతిని ఘనంగా నిర్వహించిన చిన్న వాంకిడి గ్రామస్తులు

**వాంకిడి ,జనవరి 3,సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్నవాంకిడి గ్రామంలో చదువుల తల్లి, మహిళా విద్యా పితామహురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ లక్ష్మణ్ మాట్లాడుతూ, మహిళా విద్య కోసం జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆమె చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లెండుగురె మారుతి, రవీందర్, మారుతి, పార్వతి, అరుణ, మమత తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. మహిళా విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ సావిత్రి బాయి పూలే

**బెల్లంపల్లి, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ హబ్ మహనీయుల విగ్రహాల వద్ద పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుడిసెల శ్రీహరి ఆధ్వర్యంలో సావిత్రి బాయి 195 వ జయంతి ఉత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు హాజరైన సందర్భంగా వారిని మహానుభావుల జ్ఞాపిక మరియు వారింసాహిత్యాని అందించి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా చిలుక రాజనర్సు మాట్లాడుతు



ఆధునిక భారత దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలు స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ, ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకి, రచయిత్రి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సావిత్రి బాయి 1831 జనవరి 13 తేదీన పూణేలోని సతార జిల్లా నాంగౌ లో వెనకబడిన మాలి కులంలో లక్ష్మి ఖడోజీ నేవాసే పాటిల్ మొదటి సంతానంగా జన్మించారు. అతి చిన్న వయసులోనే 9 సంవత్సరాల వయసులో 12 సంవత్సరాల జ్యోతిరావు పూలే గారితో వివాహం జరిగినది. సావిత్రి బాయికి జ్యోతిరావు విద్య నేర్పించరని అన్నారు.సావిత్రి బాయి తన భర్త అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని అణగారిన వర్గాల కోసం ముఖ్యంగా స్త్రీల కోసం, స్త్రీ పురుషులు కులమతాలకు అతీతంగా విద్యనభ్యసించే హక్కు ఉందని, అందుకే అందరు చదవాలని అందరు సమానంగా బ్రతకాలని అనునిత్యం పరితపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రి బాయి అని అన్నారు. నాటి నేటి సమాజంలో సావిత్రి బాయి ప్రాముఖ్యత చాల గొప్పదని అన్నారు. 1847లో తన భర్తతో కలిసి బాలికల కోసం పూణేలో మొట్ట మొదటి పాఠశాల నిర్మించారు. ఒక స్త్రీ పాఠశాల నడపడం అగ్రవర్ణాలకు నచ్చక ఆమె పాఠశాలకు వెళ్ళే సమయంలో ఆమెపై బురద చల్లడం, పేడ నీళ్ళు చల్లడం చేసేవారు. కానీ సావిత్రి బాయి మరో చీర తీసుకువెళ్ళి పాఠశాలలో మార్చుకొని మళ్ళీ వచ్చేటపుడు ఆ పేడ బురద చీరతో వచ్చేదని, కొందరు బెదిరింపులకు భౌతిక దాడులకు దిగేవారని వాటిని సైతం నెరవకపోయిందని, ఎవరైనా అడిగితే నేను నా విధిని నిర్వహిస్తానని బదులిచ్చేది అని అన్నారు. వీరి న్యూరో విఠల్, వల్వేకర్ వంటి ప్రముకులు పాఠశాల నిర్మాణం కోసం సహకరించారు. 1852 లో మహిళా సేవా మండల్ పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపించారన్నారు. అనాథ బాలబాలికలు అందరూ తన పిల్లలే అని భావించారు. 1974 లో ఒక వితంతువు కొడుకును దత్తత తీసుకొని అతనికి యశ్వంత్ అని పేరు పెట్టీ పెంచి పెద్దచేసి డాక్టర్ గా చేశారు. 1973 లోనే స్థాపించిన సత్యసోదక్ సమాజం మహిళా విభాగం పేరుతో వేలాది మందికి కులాంతర వివాహాలు జరించారన్నారు. ప్రపంచ చరిత్రలోనే తన భర్తతో పాటు కలిసి నడిసిన ఆదర్శ సహచరిణిగా నిలిచిపోయారు. సావిత్రి బాయి తన జీవితాన్ని త్యాగం చేసి బాలికల కోసం విద్యాబోధనకు అంకితం అయ్యారు. సాంఘిక దురాచారాల కోసం పెద్దలతో గొడవ పడవలసి వచ్చిన భయపడేవారు కాదన్నారు. తన భర్త జ్యోతిరావు పూలే 1890 లో మరణించగా అంత్యక్రియలు జరిపే క్రమంలో బంధువులు దత్తపుత్రుడు గొడవలు పడితే సావిత్రి బాయి తన భర్త చితికి నిప్పుపెట్టి అంత్యక్రియలు నిర్వహించినారు. ఆమె తెగువకు యావత్ ప్రపంచమే దిగ్భ్రాంతి చెందింది. చివరగా 1896. 1897 లో పూణే లో కరువు ప్లేగు వ్యాధి ప్రబలడంతో ఆ ప్లేగు వ్యాధిగ్రస్థులకు సేవ చేస్తూ అదే ప్లేగు వ్యాధి సావిత్రి బాయి కి సోకడంలో ఆమె ఆ ప్లేగు వ్యాధి తోనే 1887 మార్చి 10వ తేదీన మరణించారు అని అన్నారు. సావిత్రి బాయి మన మధ్య భౌతికంగా లేకపోయినా మనం ఆ మహా తల్లి సావిత్రి బాయి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళులు శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిసెల శ్రీహరి, రంగ ప్రశాంత్, సంకె రవి, జ్యోతన్న గుడిసెల చంద్ర మొగిలి, స్వామి, రవి రాజ్, రవి , పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## స్లేట్ హై స్కూల్, కలమడుగు నర నారాయణ స్వామి ఆలయంలో పర్యటించిన శ్రీ త్రిదండి రామానుజ జీయర్ స్వామి

**జన్నారం, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో గల స్లేట్ హైస్కూల్ తోపాటు కలమడుగులో గల నర నారాయణస్వామి ఆలయంలో శనివారం శ్రీ త్రిదండి దేవదూత రామానుజ జీయర్ స్వామి పర్యటించారు. ఈ సందర్భంగా కలమడుగులో భగవద్గీత పారాయణం చేయడం పట్ల చిన్న జీయర్ స్వామి హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా స్లేట్ హైస్కూల్ తోపాటు కలమడుగులో విద్యార్థులకు, భక్తులకు ఆశీర్వచనాలు చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చిన్న జీయర్ స్వామికి ఆలయ పూజారి రాజ నరేంద్ర శర్మ, గ్రామ సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్, ఉపసర్పంచ్ లింగన్న, ఆలయ కమిటీ చైర్మన్ స్వదేశ్ రావు, గ్రామ పెద్దలు కిషన్ గౌడ్, విష్ణుమూర్తి తోపాటు అధిక సంఖ్యలో హాజరై పూర్ణకుంభంతో, పూల దారితో స్వాగతం పలికారు. ధనుర్మాసం పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు భగవద్గీత పై అవగాహన కల్పించడంతోపాటు మానవతా విలువలు నేర్పించడం కోసం ప్రజ్ఞ వికాస్, వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆదేశాల మేరకు త్రిదండి దేవదూత రామానుజన్ జీయర్ స్వామి మండలంలో పర్యటించారు. విద్యార్థులకు భగవద్గీత ప్రవచనాలతో పాటు చదువుతోపాటు విలువలను పెంపొందించుకోవడం కోసం శాంతితో కలిగే ప్రయోజనాలు చిన్న జీయర్ స్వామి చేస్తున్న సేవలను యాదగిరి శేఖర్ రావు వివరించారు.



## సావృత్తి విద్య కోర్సుల శిక్షకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**బెల్లంపల్లి, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వృత్తి విద్య కోర్సుల శిక్షణ ఇచ్చేందుకు అనుభవం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలో ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం, పేపర్ జ్యూట్ బ్యాగుల తయారీ, స్పోకెన్ ఇంగ్లిస్, కంప్యూటర్ కోర్సులను ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. కావున కనీసం పదవతరగతి విద్యార్హత, సంబంధిత వృత్తి శిక్షణలో నైపుణ్యం, అనుభవం ఉన్న వారు అర్హులు. పూర్తి చేసిన దరఖాస్తులను గోలేటి లోని జిఎం కార్యాలయం పర్సనల్ డిపార్ట్మెంట్ లో ఈ నెల 7వ తేదీ లోపు అందజేయాలని తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం, పేపర్ జ్యూట్ బ్యాగుల తయారీ, స్పోకెన్ ఇంగ్లిస్ కోర్సుల పట్ల శిక్షణ కేవలం మహిళలకు ఇవ్వనుండగా, కంప్యూటర్ కోర్సుల శిక్షణ యువతి, యువకులకు ఇవ్వనున్నారు. స్వయం ఉపాది కోసం వృత్తి కోర్సులు నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న మహిళలు, యువతి, యువకులు దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పర్సనల్ డిపార్ట్మెంట్ లో అందజేయాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9951214116 నంబరును సంప్రదించ గలరని ప్రకటనలో తెలియజేశారు.



## బెల్లంపల్లిలోని ఇండ్లకు వెంటనే పట్టాలిచ్చి

# యాజమాన్య హక్కు కల్పించాలి

### - ఏంసిపిఐ(యు) పార్టీ డిమాండ్.

**బెల్లంపల్లి, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి లోని ఇండ్లకు వెంటనే పట్టాలిచ్చి యాజమాన్య హక్కు కల్పించాలని కండ్లకు నల్ల గుడ్డలు కట్టుకొని నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో ఎమ్మెస్ నెంబర్ 76 తీసుకువచ్చిందని 100 గజాల లోపు ఉన్న వారందరికీ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి పట్టాలి ఇచ్చిందని, 100 గజాల పైగా ఉన్న వారందరూ కూడా గజానికి కొంత డబ్బు చొప్పున బ్యాంకులలో చలాన్లు తీసి ఎమ్మార్వో కార్యాలయంలో అందజేయాలని చెప్పడంతో, బెల్లంపల్లి లోని ప్రజలంతా ఇన్నాళ్లకు మాకు పట్టాలు వస్తున్నాయని, మా ఏళ్ల నాటి కల నెరవేరుతుందన్న ఆశతో అప్పులు చేసి మరి చలాన్లు కట్టి ఎమ్మార్వో కార్యాలయంలో అందజేశారని, ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వచ్చి మూడు సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు కూడా బెల్లంపల్లి లోని ఇండ్లకు పట్టాలివ్వకపోవడం, వారికి యాజమాన్య హక్కు కల్పించక పోవడం చాలా బాధాకరమని, కుప్పలు తిప్పలుగా ఎమ్మార్వో కార్యాలయంలో చలాన్లు కట్టి దరఖాస్తులు మూలకు పడి ఉన్నాయని, వేల రూపాయలు కట్టి చలాన్లు తీసుకున్న వారందరి పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, చలాన్లు చెల్లుతాయో చెల్లవో అనే బాధ ప్రజల్లో మొదలైందని, ఎన్నోసార్లు యంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు, ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం సూన్యమని, ఎమ్మెల్యే స్థానికంగా లేకపోవడం మొదటి కారణమని, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి బెల్లంపల్లి ప్రజల చిరకాలపు కోరికైనా బెల్లంపల్లిలోని ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని యాజమాన్య హక్కు కల్పించాలని యంసిపిఐ(యు) పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని, లేనియెడల ప్రజలందరిని కలుపుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) పార్టీ నాయకులు రాజశేఖర్, వంశీ శ్రీనివాస్, అంబాల రాజన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే

**బెల్లంపల్లి, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామపంచాయతీ పరధిలో శనివారం రోజున భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలె జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని అధ్యక్షత వహించిన మాలగురిజాల గ్రామపంచాయతీ సర్పంచ్ శ్యామలత- శ్రీకాంత్ మాట్లాడుతూ మనువాద అగ్రకుల అహంకారన్ని ఎదురించి పోరాటం చేసిన మహనీయురాలు, సమాజంలో స్త్రీల అభ్యుదయ అభివృద్ధి కోసం పోరాటం చేసిన గొప్ప మహనీయురాలు అని వారి త్యాగాన్ని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయం చైర్మన్ తొంగల మల్లేష్, మాజీ ఎంపీటీసీ యువజన కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు ముడిమడుగుల మహేందర్, అకెనపల్లి సర్పంచ్ సుధమళ్ళ వెంకటి, ఉపాధ్యాయులు గంగాధర్, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, ఆశ వర్కర్ రాజేశ్వరి, ఎంపీడబ్ల్యూ సుమన్, తిరుపతి, భీమేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.



### మొదటి మహిళా ఉపాధ్యాయురాలు

# సావిత్రిబాయి

## - పూలే ఆశయాలను కొనసాగిద్దాం.

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతి పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా ఉపాధ్యాయుల దినోత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్లా మంగ లతో కలిసి హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహిస్తూ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే విశిష్ట సేవలు అందించారని తెలిపారు. ఎన్నో కట్టుబాట్లు ఉండి ఎలాంటి సౌకర్యం లేని ఆ రోజులలో ఆత్మస్థైర్యంతో ముందుకు వచ్చి ఎన్నో పాఠశాలలు, గ్రంథాలయాలు నెలకొల్పి బాలికా విద్యను ప్రోత్సహించారని, సావిత్రిబాయి పూలే ఆశయాలు ఆదర్శనీయమని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి, బాలిక విద్యకు అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి కృషి చేసిన 10 మంది మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సంచాలకులు వైరగడే మారుతి, వెనుకబడిన తరగతుల యువజన సంఘం ప్రతినిధి ఆవిడపు ప్రణయ్ కుమార్, విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నస్పూర్ నూతన ఎస్సైగా ఎం ప్రశాంత్




నస్పూర్, సూర్య మేజర్ న్యూస్: కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి, బదిలీపై వచ్చి, మంచిర్యాల జిల్లా నస్పూర్ ఎస్సైగా ఎం ప్రశాంత్ శనివారం బాధ్యతలు స్వీకరించినారు. ప్రస్తుతం ఉన్న నస్పూర్ ఎస్సై, యు ఉపేందర్ రావు టాస్క్ ఫోర్స్ రామగుండం కమిషనరేట్ కి బదిలీ పై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఎం ప్రశాంత్ కి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

చింతలమానేపల్లి, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాల బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సాధారణంగా ఆహ్వానించి కండువాలు కప్పి ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం



పని చేయాలని సూచించారు. హెట్టిగూడ కాలనీ (చింతలమానేపల్లి) బండి భీమయ్య మాజీ వార్డు సభ్యులు, బండి ఇంద్రా సంతోష్ సర్పంచ్ అభ్యర్థి, ఎడ్ల తిరుపతమ్మ శంకర్ సర్పంచ్అభ్యర్థి, వార్డు సభ్యుల అభ్యర్థులు ఎర్రటి మల్లేష్, బుర్రి కిష్టయ్య, మెంత్యల వెంకటేష్ , బాగెలా సుశీల. కార్యకర్తలు గంట సంతోష్, ఎడ్ల గోపాల్, బాగెలా వెంకటేష్, జిమ్మల పెంటయ్య, చింతపూరి పార్వతీ, నత్తిని భీమ్రవ్, ఎర్రటి నగేశ్, బండి బక్కయ్య, కొండపర్తి రాజయ్య, బుర్రి లస్మయ్య, బుర్రి సురేష్, బుర్రి హంస, బుర్రి సునీత, గద్దం చిలుకయ్య, బాగెలా బాపు, జిమ్మల చిలుకయ్య, బుర్రి మల్లేష్, బాగెలా మల్లేష్, చింతపూరి దాసురూ. దుబ్బగూడ (చింతలమానేపల్లి) మాజీ ఎంపిటిసి కొండు తిరుపతి, మాజీ కోలార్ సంఘం అధ్యక్షుడు బుర్రి నిలయ్య, యువ నాయకులు లోడెల్లి ప్రవీణ్, భోగ కొండయ్య, మానేపల్లి సత్తయ్య, ఉలికే గిరి, పాల శ్రీనివాస్, మేకల దుర్గ, మాదే బాపురావు, ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల మొండి, ఎడ్ల సుధాకర్, ఎడ్ల శంకర్, ఎడ్ల రాజయ్య, పెద్దల నాగయ్య, కంట్లం లచ్చన్న , ఎడ్ల భీమయ్య, బిబ్బెర సంజీవ్, బుర్రి రాజు, మానేపల్లి శంకర్, బుర్రి వెంకటేష్, జిమ్మల చిలుకయ్య, కొండపర్తి శ్రీనివాస్. బాబాసాగర్ గ్రామం నుంచి దాదాపు 20 మందికి పైగా భారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పార్టీ కండువా కప్పి బి ఆర్ ఎస్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కోనప్ప నాయకత్వంలో కలిసి పని చేస్తామని పార్టీలో చేరిన సభ్యులు తెలిపారు.

### ఖాందేవ్ ఆలయాన్ని సందర్శించిన

## డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్: నార్నూర్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శనివారం నార్నూర్ మండలంలో ఉన్న ఖాందేవ్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఖాందేవ్



జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొడసం వంశానికి చెందిన ఆడపడుచు సంప్రదాయ కార్యక్రమమైన 'నూనె మొక్కు' కార్యక్రమంలో సుగుణక్క పాల్గొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు సమాజ ఐక్యతకు పునాది అని పేర్కొంటూ, ఇటువంటి ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఖాందేవ్ జాతర ఆదివాసీల విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని,ఈ పవిత్ర వేడుకలను ప్రభుత్వం మరింత ప్రోత్సహించేలా కృషి చేస్తామని సుగుణక్క తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ కావేరి,ఆలయ చైర్మన్ తొడసం సోంజీ,సార్ మేడీ మెస్రం దుర్గు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకండె దేవరావు, మాజీ జెడ్పిటిసి బ్రిడ్జిల్లాల్,మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్,మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్,దాదరలి,జాకిరుల్లా, దస్తగిరి,బానోత్ ప్రణీత,కటోడాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు

### భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులు

బేల,జనవరి 3, సూర్య మేజర్ న్యూస్ : హిందూ, ముస్లిం ఐక్యతకు అద్దం పట్టేలా ముస్లిం సోదరులు అయ్యప్ప మాలధారులకు భిక్షను ఏర్పాటు చేసి ఇతర మతాలపై తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు.శనివారం బేల మండలంలోని చెప్రాల గ్రామంలో ముస్లిం



సోదరుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి వడ్డించారు. ఈ సందర్భంగా ఫైజుల్లా ఖాన్ మాట్లాడుతూ భగవంతుని దృష్టిలో అందరూ సమానమేనని,హిందూ,ముస్లింలు కలిసిమెలిసి మెలగాలన్నదే తన అభిమతమని అందుకే అయ్యప్ప స్వాములకు భిక్షను ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరూ కుల,మతాలకు అతీతంగా ఉండాలని ఆకాంక్షించారు.తన మతంపై ప్రేమఉందని,అదే సమయంలో ఇతర మతాలపైనా గౌరవం ఉందని అన్నారు.

## చీకటిలో వెలుగులు... గ్రామస్తుల్లో ఆనందం

సిరికొండ, సూర్య మేజర్ న్యూస్: గత రెండు సంవత్సరాలుగా రాత్రి చీకటిలోనే గడుపుతూ వచ్చిన జాకిర్ గూడ పదవ వార్డు ప్రజలు ఇప్పుడు తమ వీధుల్లో వెలుగులు తిరిగి చూసి సంతోషంలో మునిగారు. సమస్య పరిష్కారించడంలో సర్పంచ్ బొద్దు దత్తాత్రి, ఉప సర్పంచ్ తోకల రాజు, వార్డు సభ్యులు షేక్ ఇమామ్, బియ్యాల రాజేశ్వర్, గ్రామ పెద్దులు భీమ్రావు పటేల్ ముఖ్య భూమిక పోషించారు. గ్రామపంచాయతీ సెక్రెటరీ సూర్య ప్రకాష్, కారోభారీ ఆర్ ప్రవీణ్ కుమార్ రాజు, కైలాస్ తదితరులు కలిసి జాకిర్ గూడలో హైమాస్ట్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఇలాంటి వెలుగులు రాత్రి భద్రత కోసం మాత్రమే కాదు, మన ఊరికి గౌరవం కూడా ఇస్తాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. వీధి దీపాల వెలుగుతో గ్రామంలో నూతన ఉత్సాహం, కొత్త సంవత్సరం శుభాకాంక్షలతో పాటు సామూహిక ఆనంద వాతావరణం నెలకొంది.



# ఆర్థిక అంశాలపై

## అవగాహన కలిగి ఉండాలి

నస్పూర్, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్: బ్యాంకు ఖాతాదారులకు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలపై, ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, తెలంగాణ గ్రామీణ బ్యాంకు నస్పూర్ శాఖ నిర్వహణ అధికారి నరసింహస్వామి అన్నారు. శనివారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాంపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక పరమైన డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమం ( ఎఫ్ఎల్పి) ని నస్పూర్ రాంనగర్ కాలనీ లో నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో శాఖ నిర్వహణ అధికారి నరసింహా స్వామి మాట్లాడుతూ, ఆర్థిక అక్షరాస్యత గురించి, డిజిటల్ లావాదేవీల గురించి, డిజిటల్ మోసాల గురించి, తెలియజేశారు. 18 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరికీ, బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి ఖాతాదారులకు తెలియజేశారు. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల మధ్య వయసు గల వ్యక్తులందరూ, ప్రతి సంవత్సరం 20 రూపాయలు చెల్లించడం ద్వారా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకానికి అర్హులవుతారని, ఇలాంటి ఎన్నో పథకాలు ఉన్నాయని అన్నారు. జీవిత బీమా ప్రయోజనాలు కలిగిన ఎన్నో పథకాల గురించి, ఏటీఎం ల ద్వారా లావాదేవీలు నిర్వహించుకోవడం వలన, ప్రమాదవశాత్తు మరణించిన ఎడల 2 లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందని అన్నారు.డిజిటల్ లావాదేవీల గురించి, సైబర్ క్రైమ్ లపై అవగాహన, జరిగే మోసాల గురించి, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ కల్చరల్ అసోసియేషన్ కళాజాత బృందం, బ్యాంకు ఖాతాదారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# గోవా వంశీయులు ఆధ్వర్యంలో ఘనంగా గాంధారి మైసమ్మ జాతర

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి మండలం బొక్కల గుట్ట గ్రామ పంచాయతీ పరిధి గాంధారి ఖిల్లాలో కొలువుదీరిన మైసమ్మ జాతరను కోవ వంశీయులు శనివారం వైభవంగా నిర్వహించారు. ఖిల్లాపై భాగంలో పెద్ద దర్వాజాపై కొలువైన మైసమ్మ అమ్మవారికి కోవ వంశస్థులు వారి ఆచార, సాంప్రదాయాల ప్రకారం మొక్కులు చెల్లించుకున్నారు. కోవ పరివార్ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావ్ మాట్లాడుతూ.. ప్రతి





సంవత్సరం పుష్యమాస పౌర్ణమి రోజున మంచిర్యాల – చంద్రపూర్ జాతీయ రహదారి గాంధారి మైసమ్మ ఆలయ సమీపంలో జెండా ఆవిష్కరించిన అనంతరం ఖిల్లాలో అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. నూతన వధువులతో ఏనుగుల బావి నుండి తీసుకొచ్చిన శుద్ధ జలంతో దేవతా మూర్తులకు స్నానమాచారింపచేసి అమ్మవారిని అలకరించి నైవేద్యం సమర్పిస్తామని పేర్కొన్నారు. దాదాపు 8 వందల సంవత్సరాల క్రితం గోండు రాజులు పరిపాలించిన ఆనవాళ్ళు గాంధారి ఖిల్లాలో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జాతరకు ఆర్థిక పరంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. తమ ఉనికిని చాటి చెప్పే అనాటి గడీలను కొందరు స్వార్ధ పరులు తమ వంశానికే చెందినవని అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ జాతరలో నిర్వహణ కమిటి అధ్యక్షులు కోవ గణపతి, పెంధోర్ శ్రీనివాస్, కోటప అనంతరావు, కోవ బాహుబాయ్ ఆత్రం మహేష్, పూసం సోనే రావు, గోండు వంశస్థులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మందమర్రి, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్.**

చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతిని పురస్కరించుకుని పట్టణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం సింగరేణి పాఠశాల ముందర గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ మనకున్నది ఒకే ఒక శత్రువు, ఆ శత్రువే అజ్ఞానం విద్యావంతులై ఆ శత్రువుని తుది ముట్టించడమే మన లక్ష్యం అని సావిత్రిబాయి పూలే చేసిన వ్యాఖ్యలు విద్యకు ఆమె ఇచ్చిన ప్రాముఖ్యతను తెలుపుతున్నాయని అన్నారు. జ్యోతిరావు పూలేతో వివాహమనతరం ఆయన అడుగుజాడల్లో నడిచి, సమసమాజ స్థాపన కోసం అనునిత్యం ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే భర్త జ్యోతిరావు పూలే వెలిగించిన జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే అని అన్నారు. పూలే దంపతుల ఆశయాలను కొనసాగిస్తూ బీసీల హక్కుల కోసం పోరాడుతామని, బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు సాధించినప్పుడే వారి కల సాకారం అవుతుందని అన్నారు. ఏదైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల హక్కుల కోసం అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుందో అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా బీసీల హక్కుల కోసం వెనుకబడిన బీసీ వర్గాలకు రక్షణ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీలకు అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్, తడిగొప్పుల రవిరాజా, మడ్డి వేణు గోపాల్ గౌడ్, ఎండి కలీం, నల్లగొండ రమేష్, జె సత్యనారాయణ, చింతల రమేష్, నాగరాజు, అయాన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## డోంగూర్‌గాం నాగేంద్రస్వామి జాతరలోని క్రీడాస్థలంని పరిశీలిస్తున్న కార్యనిర్వహణ చైర్మన్
### - మడావి గుణవంత్ రావు

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

కుంరం భీము జిల్లా తిర్యాణి మండలములోని ఈ నెల 5 వ తేదీ నాడు డోంగుర్గాం గ్రామములో నాగేంద్ర స్వామి పూజ జాతర నిర్వహించడం జగుతున్న సందర్భంలో ప్రత్యేక పూజ మరియు వాలి బాల్, కబడ్డీ క్రీడలు నిర్వహించడతో ఆట స్థల ని కార్య నిర్వహణ అధ్యక్షుడు మడావి గుణవంత్ రావు గారు మరియు గడలపల్లి ఉప సర్పంచ్ సోయం కట్టి పరిశీలించడం జరిగింది అదే విదంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ఈ పూజ కార్య క్రమాన్ని విజయం వంతం చేయాలని కోరారు అలాగే వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం , ఇబ్బందులు పడకుంట గ్రామ పంచాయతీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులతో మాట్లాడారు. ఈ కార్య క్రమము లో సిడా బాలు, వెలది బాది రావు, వెలది సోనే రావు, వెలది బగవంత్ రావు తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార సామగ్రి పంపిణీ చేసిన సర్పంచ్

**పెంచికల్ పేట్,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్ పేట్ మండలంలోని పోతపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషకాహార సామగ్రినీ పోతపల్లి గ్రామ సర్పంచ్ దుర్గం పోసన్న పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు అవసరమైన పోషకాహార ప్యాకెట్లు అందజేశారు.అనంతరం వారికీ అంగన్వాడీ సిబ్బంది సర్పంచ్, ఉపసర్పంచ్ నీ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గిరుగుల చిన్నయ్య,నాయకులు బండి చలం,బండి మహేష్ , చందు మరియు అంగన్వాడి టీచర్ లీలా తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యూ టిఎఫ్ క్యాలెండర్ డైరీ నీ ఆవిష్కరించిన ఎస్సై అనిల్ కుమార్

**పెంచికల్ పేట్,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీ, కాలమాన్‌లు, అధ్యాపక దర్శిని, వాల్ స్టిక్కర్‌లను మండల ఎస్సై అనీల్ కుమార్ ఆవిష్కరించారు.ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడిన ఎస్సై అనీల్ కుమార్ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండల అధ్యక్షుడు కొయ్యడ సాయి కుమార్ గౌడ్, కార్యదర్శి నల్లగొండ అనీల్ కుమార్, ఉపాధ్యక్షుడు నీకాడి కిషోర్ మాట్లాడుతూ...ఈ డైరీలో ఉపాధ్యాయ సర్వీసు నిబంధనలు, ప్రభుత్వ జీవోలు, విద్యా సంబంధిత పూర్తి సమాచారం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలి, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి,పిఆర్ సి రిపోర్ట్‌ను తెప్పించుకొని ఫిట్మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయుల సంక్షేమానికి యుటిఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.సీనియర్ టీచర్లు మాట్లాడుతూ, సీనియర్ టీచర్లకు టెట్ పరీక్ష మినహాయింపు ఇచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని,సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బండి మల్లన్న గౌడ్, సతీష్, రాచకొండ గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కపల్లిలో ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

**పెంచికల్ పేట్,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఎల్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచేందర్ సావిత్రి బాయి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించరు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి సమాజంలో అణచివేతకు గురి అవుతున్న మహిళా లకు, బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడానికి ఆమె ఎంతో కృషి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిల్, కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు, నాయకులు గణపురం నాగేష్, బండి ప్రభాకర్, జునగారి మధుకర్, వెంకన్న, ముంతాజ్, బాపు, రాజు, తదితరులు పాల్గొన్నారు.




## దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు
### - శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

శ్రీరాంపూర్, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్:

మహిళా అభ్యుదయవాది స్త్రీ విద్య ప్రాధాన్యత చాటిన సావిత్రీ బాయి పూలే జయంతి కార్యక్రమం శనివారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా బీసీ లైజన్ ఆఫీసర్, ఎస్ఓ టూ జీఎం యన్. సత్యనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళలకు విద్యా అవకాశాల కల్పనలో సావిత్రీ బాయి పూలే కృషిని పలువురు కొనియాడారు. తొమ్మిది ఏళ్లకే పెళ్లి అయినప్పటికీ భర్త మహాత్మా జ్యోతీ భా పూలే సహకారంతో విద్యను అభ్యసించటమే కాకా దేశంలోనే తొలి మహిళా పాఠశాల ఏర్పాటు చేసిన మహనీయురాలు సావిత్రీ బాయి పూలే అని కొనియాడారు. ఎస్ఓ టూ జీఎం, బీసీ లైజన్ ఆఫీసర్ యన్. సత్యనారాయణ మాట్లాడుతూ... ఆవిడ కృషివల్లే ఎందరో మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అని మహిళలు ఒకరికి ఒకరు సహకరించుకొని మరింత ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ఎస్ఓ టూ జీఎం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులు సావిత్రీబాయిపూలే పై ప్రత్యేక గీతం ఆలపించారు. సావిత్రీ బాయి పూలే వేషదారణలో చిన్నారి శ్రీహిత ఇచ్చిన సందేశం అందరినీ ఆకట్టకుంది. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, ఏజీఎం ఫైనాన్స్ సుమలత, డీజీఎం(సివిల్) ఆనంద్ కుమార్, సేవా ఉపాధ్యక్షురాలు అరుణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ బ్రాంచి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టేట్స్ మేనేజర్ కె. వరలక్ష్మి, ఎస్టీ లైజన్ ఆఫీసర్ గుండే రావు, బీసీ సంఘం ఉపాధ్యక్షుడు జి. శ్రీనివాస్, ఉద్యోగులు, అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక పరిశుభ్రం

**భైంసా రూరల్, జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం సిద్దూర్ గ్రామంలోని స్మశాన వాటికలో పేరుకుపోయిన కలుపు మొక్కలను గ్రామ పంచాయతీ కార్మికులు తొలగించారు. ఈ



సందర్భంగా గ్రామ సర్పంచ్ దుర్పతి బాయి–సుధాకర్ మాట్లాడుతూ అంత్యక్రియల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు.వీరితో పాటుగా పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ కైసర్ ఉన్నారు.

## గిరి గ్రామాలకు ఎమ్మెల్సీ దండే విఠల్ వరాలు.
### - కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన మురళీ గూడ కమ్మర్ గాం సర్పంచులు

**పెంచికల్ పేట్,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్ పేట్ మండలం మురళిగూడ,కమ్మర్ గాం గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతోంది. గత కొంతకాలంగా అధ్వానంగా ఉన్న మురళీ గూడ – కమ్మర్ గాం ప్రధాన రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రత్యేక చొరవతో, ఆయన ఆదేశాల మేరకు ఈరోజు రోడ్డు మరమ్మతు పనులను మురళీ గూడ సర్పంచ్ పోర్తేటి వెంకటేష్ మరియు కమ్మర్ గాం సర్పంచ్ సులోచన భాస్కర్ గౌడ్ మరియు మండల నాయకులు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ దండే విఠల్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెంచికల్పేట్ మాజీ జెడ్పీటీసీ సముద్రాల సరిత రాజన్న, కమ్మర్ గాం మాజీ సర్పంచ్ మధునయ్య, మండల నాయకులు జనార్ధన్,తలండి మధుకర్,కనక రమేష్,కామెరా ప్రభాకర్, తలండి భాస్కర్, తిరుపతి,బాపురావు, ఆత్రం బాపు,వెంకటి,సుక్కయ్య, శ్రీను, చిక్కయ్య,సాకారం, మల్లేష్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

